హరీశ్‌రావును కలిసిన నాయకులు


డప్పు కొడుతున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

వడ్డేపల్లి, ఏప్రిల్ 29 : తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ నాయకులు సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని హరీశ్‌రావు వారిని కోరగా సంపూర్ణ మద్దతును ఇస్తా మని ఎంపీ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ గెలుపునకు కృషిచేస్తామని దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లేశ్ మాట ఇచ్చారు. అనంతరం హరీశ్‌రావు డప్పు కొట్టి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు మొండికత్తి లింగన్న, జోగుళాంబ గద్వాల జిల్లా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడికొండ సామేల్, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

ఇండియా కూటమితోనే దేశాభివృద్ధి

- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 29: దేశాభివృద్ధి కావాలంటే ఇండియా కూటమి అధికారంలోకి రావాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూ పల్లి కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి మల్లురవి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని దాచల క్ష్మయ్య ఫంక్షన్‌హాల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పార్లమెం ట్ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ.. పార్లమెం ట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సీపీఎం మద్దతివ్వడం మంచి పరిణామమని, కలిసికట్టుగా బీజేపీ మతోన్మాద శక్తులను అడ్డుకోవడానికి అందరం ఐక్యంగా పోరాడాలన్నారు. రానున్న రోజుల్లో ఇండియా కూటమి గెలుపు కోసం ఐక్యంగా పనిచేసి మల్లురవిని గెలిపించాలని పిలుపునిచ్చారు. స మావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ స భ్యులు వీరయ్య, జాన్‌వెస్లీ, మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, నాయకులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి/గోపాల్‌పేట/ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 29: జిల్లా కేంద్రంలోని మర్రికుంటకు చెందిన చీర్ల ఆంజనేయులు సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకొని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే గోపాల్‌పేట మండలంలోని చెన్నూరు తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు నరేశ్‌నాయక్ సోదరుడు శ్రీనివాస్‌నాయక్, సంధ్య పెండ్లికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఖిల్లాఘణపురం మండలంలోని సోలీపూర్‌లో నిర్వహిస్తున్న దత్తాత్రేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కూతురు ప్రత్యూష పాల్గొని పూజలు చేశారు. మామిడిమాడ ముందు తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాన్యనాయక్ కుమారుడి పెండ్లికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు అశోక్, నర్సింహ, శ్రీను, శాంతయ్య, గోవర్ధన్, ప్రేమ్‌సాగర్, బాబూనాయక్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను నియంత్రించాలి

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నగేశ్

- అదనపు కలెక్టర్ నగేశ్

వనపర్తి, ఏప్రిల్ 29: లైన్ డిపార్ట్‌మెంట్‌లు అన్ని సమన్వయంతో పనిచేస్తూ వనపర్తి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చి దిద్దుదామని రెవెన్యూ అదనపు కలెక్టర్ నగేశ్ అన్నారు. సోమవారం ఐడీవోసీలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాస్థాయి మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న నియంత్రణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయాల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల జరిగే అనర్థాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎక్కడా గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ విస్తరణాధికారులు దృష్టిసారించాలన్నారు. అబ్కారీ, పోలీసు శాఖ వాళ్లు గట్టి నిఘా పెట్టాలన్నారు. మెడికల్ దుకాణాల్లో నిషేధిత మందుల అమ్మకం జరగకుండా వైద్య శాఖ పర్యవేక్షణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామదాసు తేజావత్, ఆర్డీవో పద్మావతి, వైద్యాధికారి జయచంద్రమోహన్, విద్యాశాఖ అధికారులు విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆబాకార్డును ఎన్సీడీ పోర్టల్‌లో నమోదు చేయాలి

గద్వాలటౌన్, ఏప్రిల్ 29: ఆయూష్మాన్ భారత్ కార్డును ఎన్సీడీ పోర్టల్‌లో తప్పక నమోదు చేయాలని ప్రోగ్రాం ఆఫీసర్ రాజు సూచించారు. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో సోమవారం ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీ సిబ్బంది, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ప్రోగ్రా మ్ కోఆర్డినేటర్ శ్యామ్‌సుందర్, మక్సూ ద్, డీడీఎం రామాంజనేయులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

తెలంగాణ వాదాన్ని బలపర్చాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

వనపర్తి, ఏప్రిల్ 29: తెలంగాణ ప్రజల కష్టాలు తీరాలంటే పార్లమెంట్‌లో తెలంగాణ వాదాన్ని వినిపించే బీఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని అందుకు అందరూ కారుగుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని మెంటపల్లిలో ఇంటింటి ప్రచారాన్ని పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టినగడ్డ, నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఐఏఎస్ అధికారి ప్రవీణ్‌కుమార్ పార్లమెంట్ బరిలో ఉన్నారని తెలిపారు. గతంలో బీఆర్ఎస్‌పై పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచిన రాములు పార్టీని మోసం చేసి బీజేపీలో చేరారని, అందుకు ఎంపీ రాములు, ప్రస్తుతం బీజేపీ అభ్యర్థి భరత్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. 5ఏండ్లుగా ఎంపీగా ఉండి కేవలం ఆరు ప్రశ్నలు అడిగిన ఎంపీ కొడుకు ఎలా ఉంటాడో గుర్తించాలన్నారు. అలాగే కాంగ్రెస్ నుంచి వలసజీవి, పైరవీకారుడు మల్లురవి గతంలో ఎంపీగా రెండు పార్యాయాలు గెలిచి నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌కు చేసింది ఏమీ లేదని, తన ఆస్తులను పెంచుకున్నారు తప్పా ఏమీ చేయలేదన్నారు. కేవలం ఢిల్లీలో పైరవీలు చేస్తూ నాయకులతో లాబింగ్ చేస్తూ తెలంగాణ ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసిన మల్లురవి వల్ల మనకు లాభం లేదన్నారు.

ఆర్ఎస్‌పీకి మద్దతుగా జైబీఆర్ఎస్ జెండాతో పీఎస్ఆర్ యువసేన నాయకులు

యాపర్లలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న విజయ్, కర్రెస్వామి

ఆర్ఎస్‌పీకి మద్దతుగా పీఎస్ఆర్ యువసేన

ధరూరు, ఏప్రిల్ 29: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా వైస్ ఎంపీపీ పచ్చర్ల సుదర్శన్‌రెడ్డి (పీఎస్ఆర్) యువసేన నాయకులు పాల్గొన్నారు. మండలంలో చేపట్టిన బైకు ర్యాలీలో పాల్గొనడానికి బీఆర్ఎస్ టోపీలు, కేసీఆర్ బీఆర్ఎస్ జెండా పట్టుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో యూత్ నాయకులు రంగారెడ్డి, రంగన్నగౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలన్నీ బూటకమే

పెబ్బేరు, ఏప్రిల్ 29: అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బూటకమేనని తేలిందని మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ విజయ్, పెబ్బేరు మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి పేర్కొన్నారు. సోమవారం పెబ్బేరు మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాపర్ల, గుమ్మడం తండాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకెళ్లి కూలీలను పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలయ్యాయని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి సీఎంగా వచ్చాక రుణమాఫీతో పాటు ఎన్నో గ్యారంటీలను అమలు చేయలేక చేతులెత్తాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నదని చెప్పారు. నిరుపేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగిందని, ప్రజలకు ఏ కష్టమొచ్చినా అండగా నిలిచేదన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలిస్తే.. తెలంగాణ ప్రజలకు అన్యాయం జరిగితే అడ్డుకునేందుకు వీలవుతుందని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వనం రాములు, నాయకులు పెద్దింటి వెంకటేశ్, మధు, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఆర్ఎస్‌పీని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

చిన్నంబావి, ఏప్రిల్ 29: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్ మండల నాయకులు ఓటర్లను కోరారు. సోమవారం మండలంలోని కాలూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఇన్‌చార్జి ప్రకాశ్ మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన ఎంపీ అభ్యర్థికి మద్దతివ్వాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకొని అభివృద్ధిని సాధించుకుందామన్నారు. కార్యక్రమంలో సీఆర్‌వో చంద్రశేఖర్, మధు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెంటపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎంపీ మన్నెకు మద్దతుగా విస్తృత ప్రచారం


అమడబాకులలో ప్రచారం చేస్తున్న జెడ్పీవైస్ చైర్మన్, ఎంపీపీ

కొత్తకోట, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నేతలు సోమవారం ఇంటింటా విస్తృత ప్రచారం చేశారు. మండలంలోని అమడబాకులలో స్వయంభూ కల్యాణలక్ష్మీవేంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం గులాబీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఒక్క పథకం అమలు చేసి అష్టకష్టాలను కొనితెచ్చుకొని మిగిలిన అయిదు పథకాలను అమలు చేయకుండా అన్నివర్గాల ప్రజలను కష్టాల్లోకి నెట్టిందన్నారు. మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.6వేలు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అమలు చేయలేదన్నారు. మరోసారి కాంగ్రెస్‌ను నమ్మితే ప్రజలు మోసపోతారన్నారు. అలాగే పట్టణంలోని వివిధ వార్డుల్లో మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ప్రశాంత్, పద్మానెహ్రూ, ఆకుల శ్రీను, రాములుయాదవ్, రవీందర్‌రెడ్డి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకమైనదని, తమ విధులను సమర్థవంతంగా పూర్తి బాధ్యతతో నిర్వర్తించాలని ఈవీఎంలపై పూర్తి అవగాహన ఉండాలని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో మాస్టర్ ట్రైనర్స్‌తో సెక్టోరియల్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సెక్టోరియల్ అధి కారులు పార్లమెంట్ ఎన్నికల్లో నిబద్ధతతో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. సెక్టోరియల్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు ఈవీఎం, వీవీప్యాట్స్ హ్యాండ్‌బుకింగ్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్‌లను పోలింగ్ కేంద్రాల్లో అమర్చడం, మాక్‌పోలింగ్ నిర్వహణపై తెలిసుండాలని, హ్యాండ్‌బుక్‌లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చే సిబ్బందికి ఎన్నికల రోజున తగు సూచనలు అందించాలన్నారు. ఎన్నికల ముందురోజు, ఎన్నికల సామగ్రి పంపిణీ సిబ్బంది ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలన్నారు. పోలింగ్ పూర్తయ్యే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్‌పోల్, ఈవీఎం, వీవీప్యాట్‌లను ఎలా అనుసంధానం చేయాలి వంటి అన్ని విషయాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సీయూ, బీయూ వీవీ ప్యాట్లపై మాక్ పోలింగ్ నిర్వహించే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్డీవో నర్సింగ రావు, ఆర్డీవో రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ర్యాంకులు సాధించడం గర్వకారణం

అయిజ, ఏప్రిల్ 29 : ఈ ఏడాది విడుదలైన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర, జిల్లాస్థాయిలో ర్యాంకులు సాధించడం జిల్లాకే గర్వకారణమని కలెక్టర్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన అయిజ పట్టణంలోని అరోరా జూనియర్ కళాశాల విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. కరస్పాండెంట్ సుమన్ కుమార్, అధ్యాపకులు అకింత భావంతో బోధన చేసి రాష్ట్ర, జిల్లాస్థాయిలో ర్యాంకులు సాధించడం కృషి చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సుమన్ కుమార్, అధ్యాపకులు నర్సింహాచారి, శ్రీనివాసులు, మధుబాబు, దానమయ్య పాల్గొన్నారు.

మాక్ పోలింగ్ విధానాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

ప్రశాంతంగా నీట్‌పరీక్ష నిర్వహించాలి

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 29 : ప్రశాంత వాతావరణంలో నీట్‌పరీక్ష నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. జిల్లాలో మే 5న నిర్వహించనున్న నీట్‌పరీక్షకు ఎర్రవల్లి సరస్వతి పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, జిల్లా ఎగ్జామ్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రావు, సరస్వతి పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ సోమవారం కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

బాధిత మహిళ లకు సహకారం

- జోగుళాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, ఏప్రిల్ 29: జిల్లాలో పోక్సో, అత్యాచార బాధితులు ఆర్థికంగా ఎదిగేందుకు భరోసా కేంద్రం సహాయ, సహకారాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ రితిరాజ్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. రెండేండ్ల కిందట జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం పోక్సో, అత్యాచార కేసుల్లో ఉన్న ఎంతోమంది బాధితులకు అన్నిరకాలుగా అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఫోక్సో కేసులో ఉన్న బాధితురాలి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని భరోసా సిబ్బంది సోమవారం రూ.7వేల విలువైన కుట్టుమిషన్‌ను అందజేసినట్లు తెలిపారు. బాధిత మహిళలు భరోసా కేంద్రం కల్పిస్తున్న ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నా కూతురు మృతిపై అనుమానం ఉంది

- న్యాయం చేయాలని ఎస్పీని కోరిన తండ్రి

గద్వాల అర్బన్, ఏప్రిల్ 29: నా కూతురు ఇందు మృతిపై అనుమానం ఉంది, ఈ విషయంలో నాకు న్యాయం చేయాలని ఎస్పీ రితిరాజ్‌ను బాలిక తండ్రి పరశురాముడు కోరారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీకి ఇందు మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ తండ్రి సోమవారం ఫిర్యాదు చేశాడు. ఈనెల 22వ తేదీన మల్దకల్ మండల కేంద్రంలో ఇందు(13) అనుమానాస్పదంగా మృతి చెందింది. ఈ విషయంపై మల్దకల్ పోలీస్‌లు అనుమానాస్పదంగా కేసు నమోదు చేశారు. కానీ నా కూతురు చనిపోలేదు.. చంపేశారు. వారి పేర్లతో కూడిన ఫిర్యాదును ఎస్పీకి అందజేశారు. ఈ విషయంపై మల్దకల్ ఎస్సై సురేశ్‌ను వివరాణ కోరగా.. ఇందు మృతి చెందిన విషయం వాస్తవమే. బాలిక మృతికి సంబంధించి పోస్టుమార్టం రిపోర్ట్ అనంతరం పూర్తి విచారణ నిర్వహించి అనంతరం వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

నాటుసారా పట్టివేత

వనపర్తి టౌన్, ఏప్రిల్ 29: జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన దాడుల్లో నాటుసారా పట్టుకొని ఒకరిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై సంధ్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని న్యూ బాలాజీ కాలనీలోని బాలమ్మ ఇంట్లో సారా విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడులు చేసి ఆమె వద్ద ఉన్న సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా నిషేధిత మద్యాన్ని విక్రయిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పోలీస్ ప్రజావాణికి 4ఫిర్యాదులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 29: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 4ఫిర్యాదులు అందాయని ఎస్పీ రక్షతామూర్తి చెప్పారు. ఫిర్యాదుదారులతో ఆమె స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కిందిస్థాయి అధికారులకు సూచించారు. అందులో పరస్పర గొడవల ఫిర్యాదులు 2, భార్యాభర్తల ఫిర్యాదులు 2 వచ్చాయని తెలిపారు.

సమస్యల పరిష్కారానికే : ఎస్పీ

గద్వాల అర్బన్, ఏప్రిల్ 29: బాధితుల సమస్యల పరిష్కారం కోసమే పోలీస్ శాఖ పనిచేస్తుందని ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు. సోమవారం పోలీస్ శాఖ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఆరుగురు బాధితులు తమ సమస్యలపై ఫిర్యాదు చేశారు. సివిల్ సమస్యలను కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించారు.

మద్యం పట్టివేత

గద్వాల అర్బన్, ఏప్రిల్ 29: ఇద్దరు వ్యక్తులు అక్రమంగా మద్యం తరలిస్తూ రైల్వే పోలీసులకు పట్టుబడినట్లు రైల్వే ఎస్సై సయ్యద్ అక్బర్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లోని ఒకటో నెంబర్ ప్లాట్‌ఫాం వద్ద గద్వాల మండలంలోని కాకులారం గ్రామానికి చెందిన వెంకటయ్య, శేఖర్ రెండు కాటన్ డబ్బాలను తరలిస్తుండగా.. తనిఖీ చేయగా.. వాటిలో 44మద్యం సీసాలు పట్టుబడ్డాయి. మద్యాన్ని సీజ్ చేసి అబ్కారీ శాఖకు అప్పగించినట్లు తెలిపారు. వాటి విలువ రూ.8వేలు ఉంటుందన్నారు. కార్యక్రమంలో రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ఉండవెల్లి, ఏప్రిల్ 29 :రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలైన ఘటన మండలంలోని అలంపూర్ చౌరస్తా వద్ద సోమవారం చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం కొండపేట గ్రామానికి చెందిన సున్ని ఖాసీం వలి(19) శేక్ అమీర్ సైఫ్ అనే ఇద్దరు యువకులు హైదరాబాద్‌లో వివాహ వేడుకలకు హాజరై తిరిగి తెల్లవారుజామున బైక్‌పై స్వగ్రామానికి బయలుదేరారు. ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తా సమీపంలోకి రాగానే బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఖాసీం వలీ అక్కడికక్కడే మృతి చెందగా శేక్ అమీర్ సైఫ్‌కు తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్‌లో కర్నూల్ దవాఖానకు తరలించారు. ఖాసీం వలీ మృతదేహానికి అలంపూర్ ప్రభుత్వ దవాఖానలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఖాసీం తండ్రి మహ్మద్ వలీ ఇచ్చిన ఫిర్యాదు మేరకుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

తల్లి మందలించిందని యువకుడి ఆత్మహత్య..

గణేశ్(ఫైల్)

ఎర్రవల్లి చౌరస్తా,ఏప్రిల్ 29 : తల్లి మందలించిందని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కోదండాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. హెచ్‌సీ తిరుపతయ్య కథనం మేరకు ఎర్రవల్లి మండలం దువాస్‌పల్లి గ్రామానికి చెందిన గణేశ్(25) మేస్త్రీ పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గణేశ్ మద్యానికి బానిస కావడంతో తల్లి మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన గణేశ్ ఆదివారం రాత్రి 11:30 గంటలకు కుటుంబ సభ్యులు నిద్రపోతున్న సమయంలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు గణేశ్‌ను మెరుగైన చికిత్సకోసం కర్నూల్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ గణేశ్ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. తల్లి ప్రమీలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వనపర్తి టౌన్, ఏప్రిల్ 29: జిల్లా కేంద్రంలోని నర్సింగయపల్లికి చెందిన రైతు కుమ్మరి నాగన్నను సోమవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి వేర్వేరుగా పరామర్శించారు. ఈనెల 27న 7 ట్రాక్టర్ల పశుగ్రాసానికి నిప్పంటుకొని కాలి బూడిదైందని, నాగన్న 30గేదెలను పెంచుకుంటూ జీవనోపాధి సాగించేవాడు. గేదెల కోసం సేకరించిన గడ్డి ధ్వంసమై ఇబ్బందులకు గురవుతున్నాడన్న విషయం తెలుసుకున్న వీరు బాధితుడిని పరామర్శించి పశుగ్రాసం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు. పరామర్శించిన వారిలో నాయకు లు చీర్ల చందర్, సతీశ్, మన్నెంకొండ, శేఖర్‌రెడ్డి, చంద్రమౌలి, కృష్ణ, కౌన్సిలర్ పద్మాపరశురాం, గణేశ్‌గౌడ్, రాగివేణు, సత్యారెడ్డి, రోహిత్ ఉన్నారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎన్న